www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 06 | వెల : 5.00

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి :2 | సంచిక : 4 | సోమవారం | 17 జూన్ 2024




అమ్మాయిలు అదుర్స్

6 లో..



# సగం వాటా దక్కాల్సిందే

## ట్రిబ్యునల్ ముందు బలంగా వాదించండి

### అధికారులు, న్యాయవాదులతో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఉన్నతస్థాయి సమీక్ష

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ :** నదీ జలాల్లో తెలంగాణకు సమానమైన, న్యాయబద్ధమైన వాటాను సాధించేందుకు కృష్ణా నదీ జలాల పంపిణీకి సంబంధించిన అంతర్రాష్ట్ర సమస్యలను ట్రిబ్యునల్, కోర్టుల ముందు దూకుడుగా కొనసాగించాలని న్యాయ, సాంకేతిక బృందాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఆదేశించింది. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల భాగాలను రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)కి అప్పగించబోదని ప్రభుత్వం పునరుద్ఘాటించింది. నీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం ఇక్కడ జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్–2 (కేడబ్ల్యూడీటీ–ఐ), సుప్రీంకోర్టులో అంతర్‌రాష్ట్ర సమస్యలు, కేసులను పరిశీలించారు. ఈ సమావేశంలో కేడబ్ల్యూడీటీ–2, సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న వివిధ సమస్యల స్థితిగతులను అధికారులు వివరించారు. తెలంగాణ,

మిగతా 2 లో

# విద్యుత్ కొనుగోళ్లలో నష్టం జరగలేదు



- ఈ విషయంలో ఏ విచారణకైనా సిద్ధం
- కమిషన్ సందేహాలకు కేసీఆర్ సమాధానం ఇచ్చారు
- ఆయన లేఖలో పేర్కొన్న అంశాలు వందశాతం నిజం
- విద్యుత్ శాఖ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

**ఖైరతాబాద్, ప్రజానావ :** విద్యుత్ కొనుగోళ్లు, భద్రాద్రి, యాదాద్రి ప్లాంట్ల నిర్మాణతో తెలంగాణ ప్రభుత్వానికి ఎక్కడా నష్టం జరగలేదని, ఆ విషయంలో ఏ విచారణకైనా సిద్ధమని రాష్ట్ర మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఆదివారం తెలంగాణ భవన్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని ప్రభుత్వం ఎంక్వయిరీ కమిషన్ వేసిందని, ఇప్పటికే ప్రభుత్వం లేవనెత్తిన సందేహాలకు అసెంబ్లీలో సమాధానం కూడా ఇచ్చామని, శ్వేద పత్రాలు కూడా విడుదల చేశామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోనూ కాంగ్రెస్, బీజేపీ వాళ్లు విద్యుత్తు కొనుగోళ్లు, ప్లాంట్ల నిర్మాణలపై లేవనెత్తిన

మిగతా 2 లో

## త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్

శుభాకాంక్షలు చెప్పిన సీఎం రేవంత్

2 లో..





## ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ బదిలీ

- ఏపీ మాజీ సీఎం జగన్ ఇంటి బయట కూల్చివేతల ఫలితం
- సీఎం రేవంత్ రెడ్డి సైతం ఆగ్రహం
- కూల్చివేతల వెనుక ఓ మంత్రి ?

**ఖైరతాబాద్, ప్రజానావ :** హైదరాబాద్ లోటస్ పాండ్ వద్ద ఏపీ మాజీ సీఎం జగన్ నివాసం ముందు అక్రమ నిర్మాణాలు అంటూ కూల్చివేసిన ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడేపై బదిలీ వేటు పడింది. ఆయన్ను బాధ్యతల నుంచి తొలగిస్తూ కమిషనర్ ఆమ్రపాలి ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఉన్నతాధికారులకు సమాచారం లేకుండా కూల్చివేతలపై ప్రశ్నించినట్లు సమాచారం. ఇక హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇంటి బయట కూల్చివేతలపై సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియకుండానే తెలంగాణలో ఒక మంత్రి కీలకమైన ఆదేశాలు జారీ చేయడంతోనే ఈ కూల్చివేతలు జరిగాయని చెబుతున్నారు. లోటస్ పాండ్ లో శనివారం జగన్ ఇంటి బయట ఉన్న సెక్యూరిటీ రూమ్ తో పాటు పలు నిర్మాణాలను జీహెచ్ఎంసీ అధికారులు కూల్చి వేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ కూల్చి వేతల వెనక ఒక మంత్రి ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. జగన్ ఇంటి బయట నిర్మాణాల కూల్చివేతలపై సోషల్ మీడియాలో పెద్దఎత్తున దుమారం

మిగతా 2 లో



# ఢిల్లీలో నీటి సంక్షోభం

- జల్ బోర్డు వద్ద బీజేపీ కార్యకర్తల నిరసన
- ఖాళీ కుండలతో దాడి
- జల్ బోర్డు కార్యాయంలో కంప్యూటర్లు, ఫర్నిచర్ ధ్వంసం

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో గత కొన్ని రోజులుగా తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. ట్యాంకర్లతో నీటిని తీసుకువస్తున్నా, ప్రజల అవసరాలకు ఏమాత్రం సరిపోని పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఢిల్లీలో నీటి సంక్షోభంపై బీజేపీ కార్యకర్తలు జల్ బోర్డు వద్ద ఖాళీ కుండలతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఆప్ ప్రభుత్వ తీరు పట్ల వారు మండిపడుతున్నారు. జల్ బోర్డు వద్దకు బీజేపీ కార్యకర్తలు భారీగా తరలిరావడంతో ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. ఓ దశలో బీజేపీ కార్యకర్తలు జల్ బోర్డు కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. కుండలు విసరడంతో కార్యాలయంలోని కంప్యూటర్లు, ఫర్నిచర్ ధ్వంసమయ్యాయి. దీనిపై బీజేపీ నేత రమేశ్ బిధూరీ స్పందిస్తూ... ప్రజల్లో ఆగ్రహం నెలకొన్నప్పుడు

మిగతా 2 లో



## ఉగ్రవాదాన్ని అంతమొందించాలి

- త్వరలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్
- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా
- అమర్‌నాథ్ యాత్రకు భద్రత కల్పించాలని భద్రతా బలగాలకు ఆదేశం

2 లో..



## ఎమ్మెల్యే రాజాసింగ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఎయిర్‌పోర్టు నుంచి ఆర్‌జీఐ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

2 లో..



# సగం వాటా దక్కాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌లకు 2015లో జరిగిన కృష్ణా జలాల కేటాయింపుల తాత్కాలిక ఏర్పాటులో తెలంగాణకు అన్యాయం జరిగిందని, ఇది పూర్తిగా ఏకపక్షంగా, ఎలాంటి ప్రాతిపదిక లేకుండా జరిగిందని నీటిపారుదల శాఖ మంత్రి అన్నారు. ఆ ఏడాదికి మాత్రమే ఏర్పా టు చేశామని, అన్యాయంగా ఏటా కొనసాగుతోందని పేర్కొన్నారు. తుది కేటాయింపులు జరిగే వరకు 50:50 నిష్పత్తిలో మధ్యంతర సవరణ కోరుతూ కేడబ్ల్యూడీటీ–2 ముందు ఈ అంశాన్ని కొనసాగించాలని సమావేశం నిర్ణయించింది. సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేడబ్ల్యూడీటీ–2 అవార్డుకు సంబం ధించిన కేసుపై, చర్చల ద్వారా సమస్యలను సామ–రస్యంగా పరిష్కరించుకోవడానికి పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర , కర్ణాటకలను సంప్రదించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

**కేఆర్ఎంబీకి అప్పగించేది లేదు**

శ్రీశైలం, నాగార్జున్‌సాగర్ ప్రాజెక్టులు, నీటి వెలికితీత వ్యవస్థల్లో ఎలాంటి భాగాలను రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)కి అప్పగించబోదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పునరుద్ఘాటించారు. ప్రాజెక్ట్ భాగాలను రివర్ బోర్డుకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న అసెంబ్లీలో ఆమోదించిన తీర్మానానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. కృష్ణా బేసిన్‌లో తెలంగాణ ప్రజల నీటి హక్కులు, ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. కేడబ్ల్యూడీటీ–2 సీఎస్ వైద్యనాథన్ , అతని న్యాయవాదుల బృందం ముందు రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది, వీ. రవీందర్ రావు, నీటి పారుదల సలహాదారు , మాజీ ఐఏఎస్ అధికారి ఆదిత్య నాథ్ దాస్, నీటిపారుదల కార్యదర్శి రాహుల్ బొజ్జా , నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జే. పాటిల్, ఇంజినీర్ ఇన్ చీఫ్ బీ. నాగేంద్రరావు, నీటి పారుదల శాఖలోని అంతర్ రాష్ట్ర జల వనరుల విభాగం ఇంజినీర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# ఢిల్లీలో నీటి సంక్షోభం

(మొదటిపేజీ తరువాయి)

వారు ఏమైనా చేస్తారని వ్యాఖ్యానించారు. జల్ బోర్డు ప్రభుత్వ ఆస్తి మాత్రమే కాదు.. ప్రజల ఆస్తి కూడా.. ప్రజా ఆస్తులను ధ్వంసం చేయొద్దు అని ఈ సందర్భంగా ఆయన ప్రజల కు విజ్ఞప్తి చేశారు. బీజేపీ నిరసనలపై ఢిల్లీ ఆరోగ్య శాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ స్పం దించారు. వివిధ ప్రాంతాల్లో నీటి సరఫరా పై పులను ధ్వంసం చేసింది ఎవరు? ఎవరి కుట్ర ఇది? అంటూ బీజేపీపై మండిపడ్డారు.

**పైప్‌లైన్ల వద్ద పోలీస్ పహారా ఏర్పాటు చేయాలి**

**- పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసిన మంత్రి**

న్యూఢిల్లీలో 'నీటి సంక్షోభం' తీవ్ర స్థాయికి చేరుకుంది. ఆదివారం నగరంలో బీజేపీ చేపట్టిన నిరసనలు ఉద్రిక్తతను రేపాయి. ఢిల్లీ జల్ బోర్డ్(డీజేబీ) కార్యాలయంలో కొంతమంది ఆందోళనకారులు కార్యాలయం అద్దాల్ని, ఫర్నిచర్‌ను, మట్టి కుండల్ని పగలగొట్టి విధ్వంసం సృష్టించారు. కార్యాలయంపై దాడికి దిగింది బీజేపీ నాయకులు, కార్యకర్తలేనంటూ ఆప్ మంత్రి సౌరభ్ భరద్వాజ్ ఆరోపించారు. తాగునీటి పైప్‌లైన్ల వద్ద పోలీస్ పహారా ఏర్పాటుచేయాలని ఢిల్లీ జల మంత్రి ఆతిశీ రాష్ట్ర పోలీస్ కమిషనర్‌కు లేఖ రాశారు. నీటి సరఫరా వ్యవస్థను కొంతమంది దుండగులు ధ్వంసం చేసేందుకు యత్నిస్తున్నారని ఢిల్లీ ప్రభుత్వం అనుమానాలు వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ప్రధాన పైప్‌లైన్ల వద్ద 15 రోజుల పాటు పోలీస్ భద్రత ఏర్పాటుచేయాలని పోలీస్ కమిషనర్‌కు రాసిన లేఖలో విజ్ఞప్తి చేసింది. ఢిల్లీ ప్రజలకు వ్యతిరేకంగా బీజేపీ కుట్రకు పాల్పడుతుందని అతిశీ ఆరోపించారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

## ఎయిర్‌పోర్టు నుంచి ఆర్‌జీఐ పోలీస్ స్టేషన్‌కు తరలింపు



**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** గోషామహల్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్‌ను పోలీసులు ఆదివారం ఆర్‌జీఐ విమానాశ్రయంలో ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. రాజా సింగ్ ఆదివారం ఉదయం ముంబై నుంచి నగరానికి వచ్చాడు , అతను మెదక్ జిల్లాకు వెళ్లనున్నాడని వార్తలు రావడంతో, పోలీసులు అతన్ని ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అతడిని ఆర్‌జీఐ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉదయం నుంచి సైబరాబాద్ పోలీసులు, స్థానిక పోలీసులు ఆర్‌జీఐ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో పెద్దఎత్తున మోహరించారు. పశువుల సమస్యపై శనివారం రాత్రి మెదక్‌లో మత ఘర్షణలు చోటుచేసుకున్నాయని, దీంతో అక్కడి పోలీసులు నిషేధాజ్ఞలు విధించారు. అయితే.. మెదక్ జిల్లా కేంద్రంలో జంతువధకు సంబంధించిన రెండు వర్గాల మధ్య వివాదం చెలరేగింది. ఈ వివాదం కాస్తా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసి.. భౌతిక దాడులకు పాల్పడే స్థాయికి చేరింది. ఈ ఘర్షణలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇక ఈ వివాదం నేపథ్యంలో బీజేపీ నేతలు మెదక్ పట్టణ బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు మరింత అలర్ట్ అయ్యారు. ఎలాంటి ఘర్షణలు చెలరేగకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు.

# విద్యుత్ కొనుగోళ్లలో నష్టం జరగలేదు



(మొదటిపేజీ తరువాయి)

అనుమానాలను మేం ఆనాడు నివృత్తి చేశామని గుర్తు చేశారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి టీడీపీ సభ్యుడిగా ఆనాడు లేవనెత్తిన అంశాలను పరిగణనలోకి తీసుకున్నాకే తెలంగాణ విద్యుత్తు సంస్థల ప్రతిపాదనలకు ఈఆర్సీ ఆమోదముద్ర వేసిందని తెలిపారు. నాడు ఈఆర్సీ నిర్ణయాలపై అభ్యంతరాలు, ఆక్షేపణలుంటే ఎలక్ట్రిసిటీ అప్పిలేట్ ట్రైబ్యునల్‌కు లేదా సుప్రీంకోర్టుకు రేవంత్‌రెడ్డి ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్తు ఒప్పందాలపై విచారణకు జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ వేసిందన్నారు. కమిషన్ సందేహాలకు కేసీఆర్ సమాధానం ఇచ్చారని, అదే సమయంలో కమిషన్ పాత్రపైన, వారి మాటలపైన అభ్యంతరం వ్యక్తం చేశారని స్పష్టం చేశారు.

**అందుకే కేసీఆర్ అలా అన్నారు..**

పవర్ కమిషన్ వాదన వినకముందే తీర్పునిచ్చే తీరుతో వ్యవహరించిందని, కమిషన్ ఉద్దేశం వేరేలా ఉందని, అందుకే నరసింహారెడ్డికి అర్హత లేదని, కమిషన్ బాధ్యతల నుంచి తప్పుకోవాలని సూచించారని, అన్ని ఆధారాలు కేసీఆర్ చూపించారని జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ లేఖలో పేర్కోన్న అంశాలు వందశాతం నిజమని, అది వారి హక్కు అని, మాజీ సీఎంగా ఆ విషయాలన్ని ప్రజలకు తెలిపారన్నారు. వివరణ ఇచ్చేందుకు ఈ నెల 30 వరకు అవకాశం ఇవ్వాలని కేసీఆర్ అడిగితే ఇవ్వలేదని, 15 లోపే వివరణ ఇవ్వాలన్నారని, అంతకుముందే 11వ తేదీన నరసింహారెడ్డి మీడియా ముందు కేసీఆర్‌పై పలు వ్యాఖ్యలు చేయడం విచారకరమన్నారు. జస్టిస్ నరసింహారెడ్డి అంటే మాకు గౌరవం ఉండేదని, ప్రభుత్వం మారిపోయాక ఆయన కూడా మారిపోయారని జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యానించారు. చీకట్లో ఉన్న తెలంగాణను వెలుగుల తెలంగాణగా మార్చిన కేసీఆర్‌పై ఆయన సానుభూతి ఉంటుందనుకున్నామని, కానీ ఆయన తీరు అలా లేదని జగదీశ్‌రెడ్డి ఆక్షేపించారు. విచారణ పూర్తి కాకముందే జడ్జిమెంట్ ఇచ్చినట్లుగా నరసింహారెడ్డి మీడియా ముందు వ్యాఖ్యలు చేశారని జగదీశ్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. కమిషన్లను గతంలో అనేక ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయని, అనుమానాలున్నప్పుడు తప్పుకున్నారని, కొన్ని రద్దయ్యాయని గుర్తు చేశారు. నిజానికి ఈఆర్సీలకు వ్యతిరేకంగా విచారణ కమిషన్లు ఏర్పాటు చేయరాదని జస్టిస్ నరసింహారెడ్డికి ఎందుకు ప్రభుత్వానికి చెప్పలేదో తెలియడం లేదన్నారు. అయినప్పటికి మేం దానిపై మాట్లాడలేదని, విచారణకు సహకరిస్తునే వచ్చామన్నారు. అయితే నరసింహారెడ్డి కమిషన్ ముందుగానే విద్యుత్తు కొనుగోలు, ఫ్లాంట్ల నిర్మాణాలపై నష్టాలు వాటిల్లినట్లుగా చేసిన వ్యాఖ్యలతో ఆయన విచారణపై తమకు విశ్వాసం పోయిందన్నారు. అందుకే కమిషన్ బాధ్యతల నుంచి ఆయన తప్పుకోవాలని కేసీఆర్ కోరారని, ఆయన తప్పుకుంటారని మేం భావిస్తున్నామన్నారు.

**తెలంగాణకు నష్టంచేసే పని కేసీఆర్ చేయరు**

తెలంగాణకు నష్టం వాటిల్లే పనిని కేసీఆర్ ఎన్నడూ చేయరని జగదీశ్‌రెడ్డి స్పష్టంచేశారు. 800లోపు మెగావాట్ల ఫ్లాంటుకు సబ్ క్రిటికల్‌కు, అంతకు మించి సూపర్‌క్రిటికల్ టెక్నాలాజీని వాడుతారని, 2017తర్వాతా చేపట్టే ఫ్లాంట్లకు సూపర్ క్రిటికల్ వాడాలని కేంద్రం సూచించిందని, ఈ విషయాలన్ని విస్మరించి తమపై నిందలేస్తే ఎలా సహిస్తామని ప్రశ్నించారు. ప్రస్తుతం 90శాతం థర్మల్ పవర్ ఫ్లాంట్లు సబ్ క్రిటికల్ సాంకేతికతతోనే నడుస్తున్నాయన్న సంగతి ప్రజలు దృష్టిలో పెట్టుకోవాలని కోరారు. తెలంగాణ విద్యుత్తు అవసరాల కోసం ఆలస్యం కాకుండా అందుబాటులో ఉన్న సాంకేతికతో కేసీఆర్ భద్రాద్రి, యాదాద్రి ఫ్లాంట్ల నిర్మాణం చేపట్టారన్నారు. రెండు ప్రభుత్వాల మధ్య, ప్రభుత్వ రంగ సంస్థల మధ్య జరిగిన ఒప్పందాల్లో అవినీతికి ఆస్కారమే ఉండదని స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతోనే విద్యుత్తు కొనుగోళ్ల వ్యవహారంపై కమిషన్ వేసిందని విమర్శించారు. విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలకు, ట్రాన్స్‌మిషన్ లైన్ నిర్మాణం, థర్మల్ ఫ్లాంట్ల నిర్మాణాల పనులన్నింటిని కూడా మేం ప్రభుత్వ రంగ సంస్థలకే అప్పగించిన అంశం మరువరాదన్నారు. చత్తీస్‌గఢ్ నుంచి లైన్ పూర్తయ్యే సమయానికి అక్కడి ఫ్లాంట్ నిర్మాణం పూర్తవుతుందని ఒప్పందంలో ఉందన్నారు. ఆ సమయంలో ఇతర రాష్ట్రాలతో పోల్చితే చత్తీస్‌గఢ్‌లోనే రూ. 3.90పైసలకే కరెంటు దొరికిందన్న వాస్తవం ప్రజలు గ్రహించాలన్నారు. ఈ విషయాలన్ని గమనంలోకి తీసుకోకుండా రాజకీయ ఒత్తిళ్లు లేక మరేదోగాని జస్టిస్ నరసింహారెడ్డి గత ప్రభుత్వం తప్పుచేసినట్లుగా మాట్లాడటం అనుచితంగా ఉందని జగదీశ్‌రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. భద్రాద్రి, యాదాద్రి నిర్మాణ సంస్థ బీహెచ్ఈఎల్ కూడా సూపర్ క్రిటికల్ సాంకేతికతో ఫ్లాంట్‌ను ఐదేళ్లలో పూర్తి చేస్తామని, దేశంలోని 17ఫ్లాంట్ల కంటే ముందే పూర్తి చేస్తామని చెప్పిందన్నారు. ఎన్టీటీ కేసుతో యాదాద్రి ఫ్లాంటు నిర్మాణంలో ఆలస్యమైందని గుర్తు చేశారు. ఇవన్ని పరిగణలోకి తీసుకోకుండా జస్టిస్ నరసింహారెడ్డి కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడటంతోనే కేసీఆర్ లేఖలో ఆక్షేపించారన్నారు. విద్యుత్తు ఒప్పందాల సమయంలో చత్తీస్‌గఢ్‌లో బీజేపీ ప్రభుత్వం ఉందని, తప్పులుంటే ఆ పార్టీ ప్రభుత్వం బయటపెట్టేదన్నారు. ఎంతసేపు కేసీఆర్‌ను బద్నాం చేయాలే ఆలోచన తప్ప కాంగ్రెస్ ప్రభుత్వానికి మరో పనిలేదన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ఫ్లాంట్‌ను వనరుల లభ్యత.. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా దామరచర్లలో పెట్టడం జరిగిందని జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. విజయవాడ, కడప థర్మల్ పవర్ ఫ్లాంట్ల కంటే దామరచర్ల దగ్గరలోనే ఉందన్నారు. అవగాహన లేని వ్యక్తులే యాదాద్రి ఫ్లాంటును తప్పుబడుతారన్నారు. తెలంగాణ రాష్ట్ర ద్రోహులు, ఉద్యమద్రోహులు దొంగలంతా ఈ రోజు ప్రభుత్వంలోనే ఉన్నారని, వారంతా కలిసి కేసీఆర్‌ను అప్రతిష్ట పాలు చేసేందుకు కమిషన్ ముసుగులో బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అసలు కమిషన్ ద్వారా రాష్ట్ర ఖజానాకు నష్టం జరిగిందనా లేక అవినీతి జరిగిందనా అన్నదానిపై వారికే స్పష్టత లేదని జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు.

**కాంగ్రెస్, బీజేపీలు కలిసే కేసీఆర్‌పై కుట్ర..**

మేం కమిషన్ ఎంక్వయిరీతో వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయని భావించామన్నారు. విద్యుత్తు ఒప్పందాలు, ఫ్లాంట్ల నిర్మాణాలతో కేంద్ర నిర్మాణ సంస్థలు, చత్తీస్ గఢ్ ప్రభుత్వాలు లాభపడ్డామని ఎందుకు చెప్పడం లేదని, వారి అభిప్రాయాలు ఎందుకు తీసుకోవడం లేదని జగదీశ్‌రెడ్డి నిలదీశారు. కేసీఆర్ సహా ఈఆర్సీ చైర్మన్‌ను, చత్తీస్ గఢ్ అప్పటి సీఎంను అందరిని పిలుచుకుని విచారించుకోవచ్చని మాకు అభ్యంతరం లేదని, అయితే కమిషన్ చైర్మన్‌పై విశ్వసనీయ లేనందునా విచారణర్హత కోల్పోయినందునా స్వచ్ఛందంగా తప్పుకోవాలని కోరామని, ప్రభుత్వాన్ని తప్పించమని డిమాండ్ చేయలేదన్నారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసే కేసీఆర్‌పై కుట్ర చేస్తున్నారని, ఆ రెండు పార్టీలు కలిసి కేసీఆర్‌ను బీఆరెస్‌ను అణిచివేయాలని ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లోనూ వారి అదే రీతిలో వ్యవహరించారని విమర్శించారు. విద్యుత్తు కొనుగోళ్లు, ఫ్లాంట్ల నిర్మాణాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శలు, మాటలను రాష్ట్రంలో ఎవరు పట్టించుకోరని, ఆయన ఎప్పుడు ఎవరిని తిడుతారో ఆయనకే తెలియదని, గతంలో రేవంత్‌ను తిట్టారని ఇప్పుడు పొగుడుతున్నారని ఎద్దేవా చేశారు.

# ఉగ్రవాదాన్ని అంతమొందించాలి

- త్వరలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్
- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా
- అమర్‌నాథ్ యాత్రకు భద్రత కల్పించాలని భద్రతా బలగాలకు ఆదేశం



**న్యూఢిల్లీ:** జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని అన్ని విధాలా అంతమొందించాలని, రాబోయే అమర్‌నాథ్ యాత్రకు భద్రత కల్పించాలని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా భద్రతా బలగాలను ఆదేశించారు. కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూ డివిజన్‌లో ఉధృవిస్తున్న ఉగ్రవాదాన్ని అణిచివేయాలని, లోయలో దాని పునరుద్ధరణను నిరోధించాలని షా భద్రతా బలగాలకు సూచించారు. కేంద్ర మంత్రి షా అధ్యక్షతన ఆదివారం న్యూఢిల్లీలో అత్యున్నత స్థాయి భద్రతా సమీక్ష సమావేశం జరిగింది. ఇందులో జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఎన్ఎస్ఏ అజిత్ దోవల్, కేంద్ర హెూం కార్యదర్శి అజయ్ భల్లా, ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, ఆర్మీ చీఫ్ డిజిగ్నేట్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఐబీ డైరెక్టర్ తపన్ డేకా, జమ్మూ కాశ్మీర్ చీఫ్ సెక్రటరీ అటల్ దుల్లు, సీఆర్‌పీఎఫ్ డీజీ పాల్గొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో ప్రస్తుత శాంతిభద్రతల గురించి అమిత్ షా సమాచారం తీసుకున్నారు. ఉగ్రవాదానికి మద్దతిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. హైవేలు, సున్నిత సంస్థలు, సున్నిత ప్రాంతాలను 24 గంటలూ పర్యవేక్షించా లని ఆయన కోరారు. విదేశీ ఉగ్రవాదులు కేంద్రపాలిత ప్రాంతంలోకి ప్రవేశించే అన్ని చొరబాట్లను మూసివేయాలని ఆయన సూచించారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఓటింగ్ ప్రక్రియకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించినందుకు భద్రతా బలగాలను అభినందించారు. ఉగ్రవాదాన్ని, దాని మద్దతుదారులను అణిచివేసేందుకు కేంద్రపాలిత ప్రాంత పరిపాలనకు అన్ని రకాల వనరులను అందజేస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఇదే తరహాలో సమావేశమై భద్రతా ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌ను తీవ్రతరం చేసేందుకు హెూంమంత్రి విస్తృత మార్గదర్శకాలను ఇవ్వనున్నారని పలు వర్గాలు తెలిపాయి.

**నాలుగు రోజుల్లో నాలుగు చోట్ల దాడులు..**

జమ్మూ కాశ్మీర్‌లోని రియాసి, కథువా మరియు దోడా జిల్లాల్లో గత నాలుగు రోజుల్లో ఉగ్రవాదులు నాలుగు చోట్ల దాడి చేసి తొమ్మిది మంది యాత్రికులు, ఒక సీఆర్‌పీఎఫ్ జవాన్‌ను చంపారు. ఏడుగురు భద్రతా సిబ్బందితో సహా పలువురు గాయపడ్డారు. కతువా జిల్లాలో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు అనుమానిత పాకిస్థాన్ ఉగ్రవాదులు కూడా మరణించారు. వారి నుంచి భారీ ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. దక్షిణ కాశ్మీర్ హిమాలయాల్లోని అమర్‌నాథ్ గుహ పుణ్యక్షేత్రానికి వార్షిక తీర్థయాత్రకు ముందు ఈ సంఘటన జరిగింది. ఈ యాత్ర జూన్ 29 నుంచి ప్రారంభమై ఆగస్టు 19 వరకు కొనసాగుతుంది. యాత్రికులు జమ్మూ కాశ్మీర్‌లోని బల్తాల్, పహల్గామ్‌లోని రెండు మార్గాల ద్వారా అమర్‌నాథ్‌కు వెళ్తారు.



# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

**ఖైరతాబాద్, ప్రజానావ:** రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్‌ను జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాటూరి రమేశ్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం కాటూరి రమేశ్ మాట్లాడుతూ ఖైరతాబాద్ నియోజకవర్గంలో దళితులు ఎక్కువగా ఉన్నారని, వారిని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆదుకొని వారి అభివృద్ధి తోడ్పాటు అందించాలని కోరారు. ఆయన వెంట సీనియర్ నాయకులు దయ్యాల దాసు, సామగల్ల నరేశ్, భవానీ రమేశ్, నర్రా ప్రవీణ్, అడ్డాకుల బెంజిమెన్, కృష్ణ పాల్గొన్నారు.

# ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ బదిలీ

(మొదటిపేజీ తరువాయి)

చెలరేగింది. మంత్రి గారి ఆదేశాలతోనే జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. ఆ మంత్రిగారు చెప్పడం వల్లనే తాను కూల్చివేతల పనిని చేపట్టానని జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే ఉన్నతాధికారులకు వివరణ ఇచ్చినప్పటికీ ఆయనకు బదిలీ నుంచి మినహాయింపు లభించలేదు. ఎందుకంటే ఒక ముఖ్యమైన, కీలకమైన నిర్ణయాన్ని తీసుకునే సమయంలో ఉన్నతాధికారులను సంప్రదించాలన్న కనీస సంప్రదాయాన్ని కూడా పాటించకపోవడంతో హేమంత్ బోర్కడే పై బదిలీ వేటు పడింది. ఇదిలాఉంటే జగన్ ఇంటిని కూల్చివేయమన్న మంత్రి ఎవరన్న చర్చ జోరుగా సాగుతోంది. అయితే గతంలో వైఎస్ కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉన్న మంత్రి చెప్పడం వల్లనే ఈ కూల్చివేతలను చేపట్టారని తెలిసింది. దక్షిణ తెలంగాణకు చెందిన ఈ మంత్రి అటువైపు ఎక్కువగా రాకపోకలు సాగిస్తున్న కారణంగా వాటిని తొలగించాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడేకు నేరుగా ఫోన్ చేసి చెప్పడంతో ఆయన ఈ పనికి పూనుకున్నారని చెబుతున్నారు.

# త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్

## శుభాకాంక్షలు చెప్పిన సీఎం రేవంత్

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్ ) పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్, అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు సోమవారం ఈ పండుగ జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రవక్తల అచంచలమైన దైవ భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుని పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని సీఎం అభిప్రాయపడ్డారు.





# ముదిరాజులు అన్ని రంగాల్లో ఎదగాలి

**వేములవాడ ముదిరాజ్ సంఘ అభివృద్ధికి కృషి**

**శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్**

**వేములవాడ, ప్రజానావ:** ముదిరాజులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాశ్ పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణంలోని బ్రిడ్జి వద్ద ఉన్న ముదిరాజ్ సంఘ భవనాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడలో ముదిరాజ్ సంఘ అభివృద్ధి కోసం తనవంతు సహకారాన్ని అందిస్తానని భరోసా ఇచ్చారు. అంతకుముందు వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాయకులు గుర్రాల మల్లేశం, బల్ల సత్తయ్య, కోడి అంతయ్య, రాయిని ప్రతాప్, పందుగ బాలు, బొల్ల వెంకటి, సంఘం అధ్యక్షుడు పిల్లి మధు, నాయకులు చెన్నవేని శ్రీనివాస్, రేగుల దేవేందర్, బొడిగే మారుతి, రెడ్డవేని మోహన్, లాల కిరణ్, గౌరవేని రాంబాబు, కీసరి దేవమ్మ, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్‌నగర్‌లో ఆదివారం జరిగిన భగత్ సింగ్ కాలనీ ప్రెసిడెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన మోడల సహదేవ్‌కు కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి కలిసి ముందుకెళ్దామన్నారు.

– ఖైరతాబాద్, ప్రజానావ



ఖైరతాబాద్ నియోజకవర్గం జూబ్లీహిల్స్ డివిజన్‌లో ఆదివారం ఫిలింనగర్ జ్ఞానీ జెల్ సింగ్ నగర్ బస్తీ వాస్తవ్యులు రాజేశ్వరి సాంబయ్య ఇంటి గృహ ప్రవేశం, సత్యనారాయణ స్వామి పూజకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పీ. విజయ రెడ్డి హాజరయ్యారు. ఆమె వెంట బీ బ్లాక్ ప్రెసిడెంట్ కే. ప్రియాంక యాదవ్, మహిళా కార్యకర్తలు జ్యోతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

– ఖైరతాబాద్, ప్రజానావ

## బక్రీద్‌కు భారీ బందోబస్తు

**జిల్లా ఎస్పీ సురేష్ కుమార్**



**ఆసిఫాబాద్, ప్రజానావ:** బక్రీద్ పండగను జిల్లా ప్రజలు మతసామరస్యాన్ని కాపాడుతూ, సోదర భావంతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలకు నేటి బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలుపుతూ, బక్రీద్ పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన బందోబస్తుకై అధికారులతో టేలికాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గత 20 రోజులుగా ఆరు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ నందు 24 గంటలు వాహనాల తనిఖీలు చేపట్టి ఆవుల అక్రమ రవాణా జరగకుండా విధులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసిఫాబాద్, కాగజ్ నగర్, రెబ్బెన, జై నూర్, కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తూ అక్రమ రవాణా జరగకుండా కాపాడుతూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. బక్రీద్ పండగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రతిష్ట బందోబస్తుల ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మకూడదని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా అసభ్యకర మైన పోస్టులు వచ్చిన ప్రజలు అట్టి పోస్టులను చూసిన వెంటనే స్పందించకుండా సమన్యాయం పాటిస్తూ అట్టి పోస్టుల్లో నిజా నిజాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. ఎటువంటి సమాచారం అందజేయా లన్నా 100 కు లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ కు సంప్రదించాలని తెలిపారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాంతం కలిగించాలని చూసినా లేదా ఏవైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**అంతకుముందు వేములవాడ రాజన్న దర్శనం**

**పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ ఈఓ, అర్చకులు**



**సిరిసిల్ల, వేములవాడ, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా ఆదివారం ఉద్యోగ బాధ్యతలు ఆదివారం స్వీకరించారు. అంతకుముందు ఆయన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వెళ్ళగా, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్ , ఆలయ ఇన్‌చార్జి ఈఓ రామకృష్ణ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయగా, అర్చకులు ఆయనను ఆశీర్వదించారు. అక్కడి నుంచి కలెక్టర్ నేరుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ కు చేరుకొని బాధ్యతలు స్వీకరించగా, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్ పుష్ప గుచ్ఛం అందజేశారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు కలెక్టర్ ను కలిసి పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పశువుల అక్రమ రవాణా అడ్డుకట్టకు చర్యలు

**• గోవులను తరలిస్తే చర్యలు తప్పవు • ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ అలం**



**ఆదిలాబాద్, ప్రజానావ:** పశువుల అక్రమ రవాణా నిరోధానికి తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల్లో అంతర్ రాష్ట్ర చెక్పోస్టులు వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని అదిలా బాద్ ఎస్పీ గౌస్ అలం తెలిపారు. బక్రీద్ పండుగను పురస్కించుకుని ఆదివారం ఏర్పాటు చేసి 20 రోజులు నిఘా పెట్టినట్టు ఆదివారం పోలీస్ అధికారులతో శాంతి భద్రతలపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇరు రాష్ట్రాల సరిహద్దుల్లో ఆరు అంతర్ రాష్ట్ర, ఆరు అంతర్ జిల్లా చెక్పోస్టులను ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు చేపట్టాలని సూచించారు. బక్రీద్ పండుగను జిల్లా ప్రజలు మత సామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ కోరారు. జిల్లా ప్రజలకు, బక్రీద్ పండుగ శుభాకాం క్షలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గత 20 రోజులుగా ఆరు అంతర్రాష్ట్ర, ఆరు అంతర జిల్లా చెక్పోస్టులను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ నందు 5 గురు సిబ్బందిని నియమించామని తెలిపారు. 24 గంటలు వాహనాల తనిఖీలు చేపట్టి ఆవుల అక్రమ రవాణా జరగ కుండా పటిష్ట నిఘా పెట్టామని తెలిపారు. ఆదిలాబాద్, ఇచ్చోడ, ఉట్నూర్ మూడు ప్రధాన పట్టణాల్లో ఆకస్మిక తనిఖీలను నిర్వర్తిస్తూ అక్ర మ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలో, జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తుల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజ లు సామాజిక మాధ్యమాలలో వచ్చే వదం తులను నమ్మకూడదని తెలియజేశారు, ఎటు వంటి సమాచారం అందజేయాలన్న డైల్ - 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లకు సంప్ర దించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్రావు, డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, సిఐలు ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో యువకుని మృతి

**తాండూర్, ప్రజానావ:** తాండూర్ మండలం రేపల్లెవాడ గ్రామ రైల్వే క్యాబిన్ సమీపమున ఆదివారం రైలు నుండి ప్రమాదవశాత్తు పడి జారిపడి నితీష్ కుమార్ 18 అనే యువకుడు మృతి చెందినట్లు బెల్లంపల్లి రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేష్ గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రంలోని సేమ్రా గ్రామానికి చెందిన వాడని, ఆరుగురు యువకులు మూడు నెలల క్రితం కూలీ పని కోసం బీహార్ రాష్ట్రం నుండి చెన్నైకి కూలీ పనికి వెళ్లారన్నారు. తిరిగి చెన్నై నుండి బీహార్ కు సంఘమిత్ర ట్రైన్ లో వెళ్లే సమయంలో ట్రైన్ లో రద్దీ కారణంగా గేటు వద్ద కూర్చొని ఉండగా ప్రమాదవశాత్తు ట్రైన్ నుండి జారిపడి మృతి చెందాడన్నారు. తోటి కూలీలు ట్రైన్ యొక్క చైన్ లాగి వెనుకకు వచ్చి చూసేసరికి సంఘటన స్థలం వద్ద యువకుడు మృతి చెందడన్నారు. ఈ మేరకు బెల్లంపల్లి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నేడు ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**అదిలాబాద్, ప్రజానావ:** బక్రీద్ పండుగల పురస్కరించుకొని, జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు,జిల్లా కలెక్టర్ రాజర్షి షా,తెలిపారు. ప్రజలు గమనించాలని కోరారు. అదేవిధంగా ముస్లింలు అత్యంత పవిత్రంగా త్యాగా నికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ ను ముస్లిం సోదరులు సంతోషంగా, ఆనందంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ,శుభ్హాంక్షలు తెలిపారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంపీ నగేష్‌కు సన్మానం

**నేరడిగొండ, ప్రజానావ:** బీజేపీ పార్టీ నుంచి గోడం నగేష్, ఎంపీగా గెలుపొందిన సందర్బంగా మండల కేం ద్రంలో పార్టీ ఆధ్వర్యంలో, ఆదివారం ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో పాల్గొన్న ఎంపీ కి నేరడిగొండ మండల ప్రెస్ క్లబ్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంపీ నగేష్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్బంగా మండల విలేకరుల సమస్యలను,ఆయన దృష్టికి తీసుకువచ్చా రు. సానుకూలంగా స్పందించి త్వరలోనే తమ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ ఫాసియొద్దీన్,అధ్యక్షులు గాజుల దేవేందర్, ఉపాధ్యక్షులు ఏలేటి సృజన్ రెడ్డి, అజహరుద్దీన్, కార్యదర్శి మదన్ సింగ్, నవీన్ సతీష్, పోతన్న, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్టిస్టుల సంక్షేమ సమితి సమావేశం

**ఆసిఫాబాద్,ప్రజానావ :** తెలంగాణ ఆర్టిస్టుల సంక్షేమ సమితి (టీఏఎస్ఎస్) జిల్లా స్థాయి సమావేశం ఆదివారం జిల్లా కేంద్రం లోని చత్రపతి భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిఏఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపల్లి రాజేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గల చిత్రకారులు అందరినీ ప్రభుత్వం గుర్తించి వారిని అన్ని విధాల ఆదుకుంటూ చిత్రకారుల సంక్షేమానికి పాటుపడా లని కోరారు. గత కొన్ని సంవత్సరాల నుంచి అదే వృత్తిగా భావించి చిత్రకళ మీదే ఆధారపడి కుటుంబాలను కష్టంగా పోషించుకుంటున్నా మని, చిత్రకారులు ఆర్థికంగా వెనుకబాటు స్థానానికి గురవుతూ పేదరికంలో ఉన్నామని తెలిపారు.



# మీనాక్షి మెరుపులు..

అందం ఉంది.! యాక్టింగ్ కూడా అదిరిపోయే రేంజ్లో చేయగలుగుతుంది. కానీ సరైన ఛాన్సులే రావట్లేదు అనుకుంటున్నారు మీనాక్షి చౌదరికి. గుంటూరు కారంలో.. చాలా చిన్న రోల్కి పరిమితం అయి.. అందర్నీ షాక్ అయ్యేలా చేసిన ఈ బ్యూటీ ల్మ్ కెరీర్ ఇప్పుడు కాస్త మారుతున్నట్టు కనిపిస్తోంది. ఎందుకంటే.. గుంటూరు కారం లోని తన క్యారెక్టర్ లెంత్తో సంబంధం లేకుండా.. ఇప్పుడు క్రేజీ ఆఫర్లు రాబట్టుకుంటోంది. ఎందుకంటే.. గుంటూరు కారం లోని తన క్యారెక్టర్ లెంత్తో సంబంధం లేకుండా.. ఇప్పుడు క్రేజీ ఆఫర్లు రాబట్టుకుంటోంది. ఆ ఆఫర్లతో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. మీనాక్షి చౌదరి.. ఇప్పటికే.. దళపతి విజయ్ నటిస్తున్న.. 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' లో హీరోయిన్గా చేస్తోంది. దాంతో పాటే దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న లక్కీ భాస్కర్ మూవీలో కూడా హీరోయిన్ ఈమె. ఈ రెండు లతో పాటు.. మెగా హీరో వరుణ్ తేజ్ మట్కా షూట్లో కూడా బిజీగా ఉంది ఈ బ్యూటీ.! ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే మీనాక్షి తాజాగా కొన్ని ఫోటోలను షేర్ చేసింది. క్రేజీ ఫోజులతో మీనాక్షి కొన్ని ఫోటోలను పంచుకుంది. ఈ ఫొటోస్ ఇప్పుడు వైరల్ గా మారాయి. కుర్రాళ్ళు ఈ ఫోటోలకు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



# నన్ను టార్చర్ చేయకండి..

## రేణు దేశాయ్ కామెంట్..

రేణూ దేశాయ్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్గా ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఆమె అకీరా, ఆద్య గురించి చేసే పోస్టులు క్షణాల్లో వైరలవుతుంటాయి. నిత్యం తన ఫ్యామిలీ విషయాలతోపాటు.. జంతువుల సంరక్షణకు సంబంధించిన విషయాలను కూడా పోస్ట్ చేస్తుంటారు. అయితే ఆమె ప్రతి పోస్ట్ పై పవన్ ఫ్యాన్స్ రియాక్ట్ అవుతుంటారు. రేణూ దేశాయ్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్గా ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఆమె అకీరా, ఆద్య గురించి చేసే పోస్టులు క్షణాల్లో వైరలవుతుంటాయి. నిత్యం తన ఫ్యామిలీ విషయాలతోపాటు.. జంతువుల సంరక్షణకు సంబంధించిన విషయాలను కూడా పోస్ట్ చేస్తుంటారు. అయితే ఆమె ప్రతి పోస్ట్ పై పవన్ ఫ్యాన్స్ రియాక్ట్ అవుతుంటారు. తాజాగా రేణు దేశాయ్ తన ఇంట్లో జరిపిన పండుగ, హోమం గురించి చెప్పింది. తానే తన చేతులతో ప్రసాదం చేశానని.. ఇలా ప్రత్యేక పూజలు చేసినప్పుడు తన చేత్తో ప్రాసంద చేయడం అంటే ఇష్టమని రేణూ దేశాయ్ చెప్పుకొచ్చింది. అయితే ఆమె షేర్ చేసిన వీడియో పై పవన్ ఫ్యాన్స్ రియాక్ట్ అయ్యారు. అయితే ఓ నెటిజన్ రియాక్ట్ అవుతూ 'వదినగారు మీరు కొన్ని ఇయర్స్ ఓపిక పట్టుంటే బాగుండేది. ఒక దేవుడ్ని పెళ్లి చేసుకుని ఆయన అంతరంగం తెలియకుండా వెళ్లిపోయారు. కానీ ఈరోజు ఆయన విలువ మీకు తెలిసింది. ఏది ఏమైనా విధి అంతా డిసైడ్ చేస్తుంది. ఈరోజు పిల్లలు అన్నయ్యతో ఉన్నారు చాలా వదిన మిమ్మల్ని మిస్ అవుతున్నాం' అంటూ కామెంట్ చేశాడు. అందుకు రేణూ దేశాయ్ రియాక్ట్ అవుతూ మీకు కొంచమైనా బుద్ధి ఉంటే ఇలా అనేవారు కాదు.. ఆయన వదిలేసి ఇంకో పెళ్లి చేసుకున్నారు. నేను కాదు.. దయచేసి నన్ను ఇంకా టార్చర్ చేయద్దు. ఇలాంటి కామెంట్స్ పెట్టి అని దండం పెట్టేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన స్క్రీన్ షాట్స్ షేర్ చేస్తున్నారు నెటిజన్స్. ఇంకో నెటిజన్ సూపర్ అమ్మ మీరు.. అన్న దగ్గర లేకపోయినా బాగా పూజలు చేస్తున్నారు అని ఇంకో మహానుభావుడు కామెంట్ చేశాడు. ఆ కామెంట్ కు రేణూ దేశాయ్ ఫైర్ అయ్యారు. అన్న దగ్గర లేకపోయినా ? .. అంటే అర్థం ఏంటి? నాకు నా సొంత లైఫ్ ఉండదా..? మీరు ఇలాంటి కామెంట్స్ పెట్టి నన్ను బాధపెడుతున్నారు రేణు దేశాయ్ ఆవేదన చెందారు.

# కన్నప్ప పైనే మంచు వారి ఆశలు

డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప ప్రమోషన్ స్టార్ట్ చేశారు మంచు విష్ణు. ఆల్రెడీ కేన్స్ ఫిలిం ఫెస్టివల్లో ప్రదర్శించిన టీజర్ను ఇప్పుడు అన్ని భాషల్లో రిలీజ్ చేశారు. ఈ రోజు ఆడియన్స్ ముందుకు వచ్చిన కన్నప్ప టీజర్ ఎలా ఉంది..? మంచు విష్ణు అనుకున్నది సాధించారా..? మైథలాజికల్ కథను వెండితెర మీద ఆవిష్కరించటం అంటే సాహసం అనే చెప్పాలి. ఆ రిస్క్ చేసేందుకు రెడీ అయిన విష్ణు, మహా శివ భక్తుడు కన్నప్ప కథను వెండితెర మీద ఆవిష్కరించబోతున్నారు. డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప ప్రమోషన్ స్టార్ట్ చేశారు మంచు విష్ణు. ఆల్రెడీ కేన్స్ ఫిలిం ఫెస్టివల్లో ప్రదర్శించిన టీజర్ను ఇప్పుడు అన్ని భాషల్లో రిలీజ్ చేశారు. ఈ రోజు ఆడియన్స్ ముందుకు వచ్చిన కన్నప్ప టీజర్ ఎలా ఉంది..? మంచు విష్ణు అనుకున్నది సాధించారా..? మైథలాజికల్ కథను వెండితెర మీద ఆవిష్కరించటం అంటే సాహసం అనే చెప్పాలి. ఆ రిస్క్ చేసేందుకు రెడీ అయిన విష్ణు, మహా శివ భక్తుడు కన్నప్ప కథను వెండితెర మీద ఆవిష్కరించబోతున్నారు. విష్ణు టైటిల్ రోల్లో నటిస్తున్న ఈ లో ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్, మోహన్ బాబు, శరత్ కుమార్ లాంటి టాప్ స్టార్స్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దాదాపు పదేళ్లుగా ప్లాన్ చేస్తున్న ఈ ను పూర్తిగా న్యూజీలాండ్లో తెరకెక్కించారు. ఎక్కువగా గ్రాఫిక్స్ వాడకుండా రియల్ లోకేషన్స్లోనే ను రూపొందించారు. రీసెంట్గా ఓమైగాడ్ లో శివుడిగా కనిపించిన అక్షయ్ కుమార్ మరోసారి కన్నప్పలోనూ అదే రోల్ ప్లే చేస్తున్నారు. ఇక ప్రభాస్ ఏ పాత్రలో కనిపిస్తారన్నది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్గానే వదిలేశారు. ఓవరాల్గా కన్నప్ప టీజర్కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది.



# అనుకున్న టైమ్ కన్నా ముందే రానున్న దేవర!

టిపులార్ రిలీజ్ తరువాత లాంగ్ బ్రేక్ తీసుకున్న ఎన్టీఆర్, అప్ కమింగ్ ల విషయంలో మాత్రం పక్కా ప్లానింగ్తో ఉన్నారు. అంతేకాదు త్వరలో కెరీర్ పరంగా బిగ్ చేంజ్ చూపించేందుకు ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారు. ఏంటా చేంజ్ అనుకుంటున్నారా..? ప్రజెంట్ దేవర షూటింగ్లో బిజీగా ఉన్నారు యంగ్ టైగర్ ఎన్టీఆర్. అక్టోబర్లో రిలీజ్ చేయాలనుకున్న ఈ అనుకున్న టైమ్ కన్నా ముందే రెడీ అవుతుండటంతో.. ట్రిపులార్ రిలీజ్ తరువాత లాంగ్ బ్రేక్ తీసుకున్న ఎన్టీఆర్, అప్ కమింగ్ ల విషయంలో మాత్రం పక్కా ప్లానింగ్తో ఉన్నారు. అంతేకాదు త్వరలో కెరీర్ పరంగా బిగ్ చేంజ్ చూపించేందుకు ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారు. ఏంటా చేంజ్ అనుకుంటున్నారా..? ప్రజెంట్ దేవర షూటింగ్లో బిజీగా ఉన్నారు యంగ్ టైగర్ ఎన్టీఆర్. అక్టోబర్లో రిలీజ్ చేయాలనుకున్న ఈ అనుకున్న టైమ్ కన్నా ముందే రెడీ అవుతుండటంతో సెప్టెంబర్ ఎండ్లోనే ఆడియన్స్ ముందుకు తీసుకురావాలని ఫిక్స్ అయ్యారు. అయితే దేవర రిలీజ్కు ముందే మరో ను పట్టాలెక్కిస్తున్నారు తారక్. దేవరతో పాటు ప్యారలల్గా వార్ 2 షూటింగ్ కూడా చేస్తున్నారు జూనియర్. ఆగస్టు నుంచి ప్రశాంత్ నీల్ మూవీని పట్టాలెక్కించేందుకు రెడీ అవుతున్నారు. ఆగస్టులో ఫార్మల్గా ను స్టార్ట్ చేసి సెప్టెంబర్లో రెగ్యులర్ షూట్ స్టార్ట్ చేస్తారు. ఈలోగా వార్ 2 వర్క్ మ్యాగ్జిమమ్ ఫినిష్ చేసేలా డేట్స్ ప్లాన్ చేస్తున్నారు. వార్ 2తో బాలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతున్న తారక్, తన కేరాఫ్ను పూర్తిగా ముంబైకి షిఫ్ట్ చేసే ఆలోచనలో ఉన్నారు. ఎలాగూ అప్ కమింగ్ లన్నీ పాన్ ఇండియానే కాబట్టి, కేరాఫ్ ఎక్కడైనా.. అన్ని ఇండస్ట్రీలకు అందుబాటులో ఉండొచ్చు అన్నది తారక్ ప్లానింగ్. ఆల్రెడీ పాన్ ఇండియా స్టార్గా ఎదిగిన ప్రభాస్ ఎక్కువగా ముంబైలోనే ఉంటున్నారు. రామ్ చరణ్ కూడా నార్త్ మీద ఫోకస్ చేస్తున్నారు. ఇప్పుడు తారక్ కూడా ఈ లిస్ట్లో చేరుతారన్న వస్తుండటంతో టాలీవుడ్ కేరాఫ్ ముంబైగా మారుతుందంటున్నారు ఇండస్ట్రీ జనాలు.





# పోషకాహార లోపంతో దయనీయ పరిస్థితులు !

## గాజాలో పరిణామాలపై కమల్ అద్వాన్ ఆస్పత్రి హెడ్ ఆందోళన

**గాజా :** ఇజ్రాయిల్ మూరత్వం, దురహంకారం గాజాలో బాలల ఉసురు తీస్తోంది. మానవతా సాయం సరఫరాలకు వీల్లేకుండా దారులన్నీ మూసివేయడంతో గాజాకు ఆహార సరఫరాలు నిలిచిపోయాయి. దీంతో ఆకలితో పిల్లలు అల్లాడుతున్నారు. తాజాగా సరైన పోషకాహారం లేక ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తడంతో 14ఏళ్ల ముస్తఫా హిజాజి మరణించాడు. గత రెండు మాసాలుగా గాజాలోకి ఎలాంటి పోషకాహా ర పదార్థాలు రాలేదని పాలస్తీనా ఆరోగ్య శాఖ వెల్లడించింది. ప్రస్తుతం 200మందికి పైగా పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని, వీరికి త్వరలో ఎలాంటి సప్లిమెంట్ అందని పక్షంలో మృత్యువుకు చేరువయ్యే ప్రమాదముంద న్నారు. గాజా ఆరోగ్య వ్యవస్థ చాలా దయనీయమైన స్థితిలో వుందని వైద్య సరఫరాలు, ఇంధన కొరత కారణంగా సక్రమంగా వైద్య సేవలు అందించలేకపోతున్నామని కమల్ అద్వాన్ ఆస్పత్రి హెడ్ హాసమ్ అబూ సఫియా ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వైద్య సరఫరాలు వున్నా చాలామంది ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. అవసరమైన సరఫరాలు, వసతులు లేకపోవడంతో పోషకాహార లోపం ఎదుర్కొంటున్నవారిలో సమస్య లు మరింత ముదిరి తీవ్ర పర్యవసానాలకు దారి తీస్తున్నాయన్నారు. కేవలం మైదా పిండి తప్ప మరే విధమైన ఆహారపదార్థాలు అందుబాటులో వుండ డం లేదని, తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నా యని చెప్పారు. పశు సంపద లేకుండా పోయిం దని, దాంతో ఎలాంటి మాంసం లేదని, ప్రొటీన్ల లోపం తీవ్రంగా వున్నందువల్ల కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లు, కొవ్వు వంటి వాటి కోసం అదనపు చికిత్సలు చేయాల్సిన అవసరం ఏర్పడుతోం దన్నారు. వైద్య సరఫరాలు, ఆహార పదార్థాలు అందుబాటులో లేకపోవడంతో తమకు చేతులు కట్టేసినట్లు అవుతోందని ఆయన ఒక ఇంటర్వ్యూ లో తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. రెండు మాసాల క్రితమే ఉత్తర గాజాలో పోషకాహార లోపంతో 26మంది పిల్లలు మరణించారు. సరైన ఆహారం లేక సుదీర్ఘకాలం ఇదే పరిస్థితి వుంటే పిల్లల్లో చాలా తీవ్రమైన పర్యవసానాలు ఎదురవుతాయన్నారు. ఇకనైనా తక్షణావసరాలు తీరేలా అన్ని రకాల ఆహార పదార్థాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన అంతర్జాతీ య సమాజాన్ని కోరారు. రాబోయే రోజుల్లో ఎలాంటి సాయం అందకపోతే మరింతమంది పిల్లలు మృత్యువాత పడే అవకాశం వుందని హెచ్చరించారు.

### 37,266కు పెరిగిన మరణాలు

మరోవైపు ఇజ్రాయిల్ హెలికాప్టర్ గన్‌షిప్‌లు, అటాక్ డ్రోన్‌లు, యుద్ధ విమానాలు రఫాపై దాడులు కొనసాగిస్తున్నాయి. మరోవైపు వీధుల్లో ఎక్కడ చూసినా పోరాట దృశ్యాలే కనిపిస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు 37,266మంది మరణించారు. 85,102మంది గాయపడ్డారు. గత 24గంటల్లో ఒక నివాస భవనంపై ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో ముగ్గురు పిల్లలతో సహా ఏడుగురు మరణించగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. తూర్పు రఫాలో మరో ఇద్దరు చనిపోయారు.



# ఆర్‌ఎంపి, పిఎంపి బతుకు భరోసా పాదయాత్రని జయప్రదం చేయండి

## పాదయాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన ఆర్‌ఎంపి, పిఎంపి వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఉక్కుల అశోక్

**హైదరాబాద్, ప్రజానావ:** ఆర్‌ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని 19 వ తారికు తలపెట్టిన పాదయాత్ర కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను బాగ్ లింగం పల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ కమ్యూనిటీ ఆర్‌ఎంపి, పిఎంపి వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఉక్కుల అశోక్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఉక్కుల అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్‌ఎంపి, పిఎంపి, గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులు , తనిఖీలను వెంటనె ఆపాలని ప్రభుత్వాన్ని కోరారు . గతంలో మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి గ్రామీణ వైద్యులకు పారామెడిక్ కోర్స్ పెట్టి దాదాపు వెయ్యి గంటలు ట్రైనింగ్ ఇచ్చిన అప్పటి ప్రభుత్వం తీరా సర్టిఫికెట్ ఇచ్చే సమయానికి పెద్దాయన లోకం విడిచి వెళ్లి పోయారు . ఆయన కాలం చేసిన తరువాత వచ్చిన ప్రభుత్వాలు గ్రామీణ వైద్యుల సమస్యలను పట్టించుకోలేదు ఆ సర్టిఫికెట్ గురించి ఊసే లేదు మళ్ళీ గ్రామీణ వైద్యులకు గుర్తింపు పత్రాలు ఇచ్చి ప్రభుత్వ అనుమతులుతో నియమ నిబంధనలతో ప్రజలకు సేవలు చేసుకొనే అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు . గ్రామీణ వైద్యుల మీద చేసిన తనిఖీలు , దాడులకు నిరసనగా 19 వ తారికు ఎల్ బి నగర్ శ్రీకాంతా చారి విగ్రహం దగ్గర నుంచి కోటి లోని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కార్యాలయం వరకు పాదయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్రంలోని గ్రామీణ వైద్య సోదరులకు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ కమ్యూనిటీ ఆర్‌ఎంపి, పిఎంపి వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు సదానందం, నవీన్ కుమార్, గఫర్, ఇబ్రహీం, శ్రీనివాస్, రహీమ్, అనూరాధ, మహేందర్, గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు .

# రక్తదానం చేద్దాం.. నిండు ప్రాణాలను కాపాడుకుందాం

**ఉట్నూర్, ప్రజానావ:** మండల కేంద్రంలోని గిరిజన భవనంలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మె ల్యే వెడ్మ బొజ్జు పటేల్ జన్మదినాన్ని పురస్కరించు కొని వెడ్మ బొజ్జు పటేల్ యువసేన, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిభిరానికి విశేష స్పందన లభించింది. అనేక మంది అభిమానులు, కార్యకర్తలు, స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా యువసేన, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ. ప్రజా నాయకుడు పేదల పెన్నిధి సబ్బండ వర్గాల అశాజ్యోతి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ జన్మదినం సందర్భంగా దాతలు రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. మనం చేసే రక్తదానం ద్వారా రక్తహీనతతో బాధపడే వారి ప్రాణాలు కాపాడే వాళ్ళమవుతామన్నారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం వల్ల ఎదుటి వాళ్ళకి ఎంతో మేలు జరుగుతొందని పేర్కొన్నారు. చాలా మంది రక్తహీనతతో బాధపడుతు చనిపోతున్నారని, సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో వెడ్మ బొజ్జు పటేల్ యువసేన సభ్యులు, నాయకులు ఉన్నారు.

# నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- ఎన్ని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి
- ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు ఎన్హెచ్ఎం ఉద్యోగుల వినతి పత్రం



**వరంగల్, ప్రజానావ:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య కు వినతి పత్రం ఇచ్చారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 17వేల మందికి పైగా నేషనల్ హెల్త్ మిషన్లోని కాంటాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పని చేస్తున్నారని తెలిపారు. గత 15 సంవత్సరాల పైగా పని చేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు ఎలాంటి భద్రత లేదని తెలిపారు. వేతనం తక్కువ పని భారం ఎక్కువ తో పని చేస్తున్నామని కేవలం కుటుంబ పోషణ కొరకే పని చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. చాలీచాలని వేతనాలతో అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ సందర్భంగా ఎంపి దృష్టికి తీసుకువెళ్లారు రాష్ట్రంలో నర్సింగ్ ఆఫీసర్ కరోనా సమయంలో సేవలందించడం జరిగిందని వెయిటేజ్ 10 మార్కులు ఇచ్చారని నర్సింగ్ ఆఫీసర్లకు 20 మార్కులు వెయిటేజ్ను 30 మార్కులకు పెంచాలని తెలిపారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ఒక అందమైన రోజులు సెలవులు వెంటనే మంజూరు చేయాలని తెలిపారు. కాంట్రాక్ట్ వ్యవస్థని కొత్త రిక్రూట్మెంట్ చేపట్టాలని తెలిపారు నర్సింగ్ ఆఫీసర్ నువ్వు రెగ్యులర్రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా ఒకటే బేసిక్ ఉండాలని హెల్త్ కార్డులు ఉద్యోగ భద్రత హెల్త్ ఇన్సూరెన్స్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్లో పనిచేస్తున్న ఉద్యోగి మరణించినట్లయితే వారి కుటుంబంలో ఒకరికి వెంటనే ఉద్యోగం ఇవ్వాలని వారు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కావ్య దృష్టికి తీసుకువెళ్లారు . ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య సానుకూలంగా స్పందించి తమ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్స్ ప్రీతి, వనిత తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీలో తీరని కష్టాలు.. డోలీలో ఆస్పత్రికి గర్భిణీ..

- నిత్యం ఏదో ఒక గ్రామంలో గిరిజనులకు డోలిమోత కష్టాలు తప్పడం లేదు
- అరకులోయ మండల బస్కి పంచాయతీ కొంత్రాయిగుడకి చెందిన సమర్ది డాలిమ్మ అనే గర్భిణీకి పురిటి నొప్పులు
- అంబులెన్స్ కు ఫోన్ చేసినప్పటికీ లేని రోడ్డు సౌకర్యం
- డోలీ కట్టుకుని మోసుకుంటూ ఆస్పత్రికి తరలించిన కుటుంబ సభ్యులు

**విశాఖపట్నం, ప్రజానావ:** ప్రభుత్వాలు మారుతున్న గిరిజనుల తలరాతలు మాత్రం మారడం లేదు. నిత్యం ఏదో ఒక గ్రామంలో గిరిజనులకు డోలిమోత కష్టాలు తప్పడం లేదు. అరకులోయ మండల బస్కి పంచాయతీ కొంత్రాయిగుడకి చెందిన సమర్ది డాలిమ్మ అనే గర్భిణీకి శుక్రవారం పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో కుటుంబీకులు అంబులెన్సు ఫోన్ చేసినప్పటికీ రోడ్డు సౌకర్యం లేకపోవడంతో చేసేది ఏమీ లేక కుటుంబీకులు డోలి కట్టుకుని మూసుకుని ఆసుపత్రికి తరలించారు. అల్లూరి జిల్లా అరకులోయ మండలం బస్కి పంచాయితీ కొంత్రాయిగుడ గ్రామానికి చెందిన సమర్ధి దాలిమ్మ అనే గర్భిణీని డోలీలో మోసుకుంటూ మాడగడ ఆసుపత్రికి తరలించారు స్థానికులు.. శుక్రవారం ఉదయాన్నే పురిటి నొప్పులు రావడంతో అంబులెన్స్ సకాలంలో రాని కారణంగా కిలోమీటర్ దూరం మీద కుర్చీకి కట్టుకొని డోలిమోత ద్వారా మోసుకొచ్చారు. ఇక, మార్గ మధ్యలో అంబులెన్స్ రావడంతో గర్భిణిని మాడగడ ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రసవం చేయించారు. సకాలంలో ఆసుపత్రికి చేర్చడంతో గర్భిణి మగ బిడ్డకు జన్మనిచ్చిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత అయినా మా గ్రామానికి సరైన రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామ ప్రజలు గిరిజన సంఘం నాయకులు కోరుతున్నారు.. కాగా, ఏళ్లు గడుస్తున్నా.. ఏజెన్సీలో గిరిజనులకు తిప్పలు తప్పడం లేదు.. ఎంతో మంది ఇలా డోలీలలో ఆస్పత్రులకు వెళ్తూ.. ప్రాణాలు విడిచిన ఘటనలో ఎన్నో ఉన్నాయి.

# ప్రభుత్వాసుపత్రిలో క్షుద్ర పూజల కలకలం

- కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో క్షుద్ర పూజల కలకలం
- భయాందోళనకు గురైన ఆస్పత్రి సిబ్బంది

**కర్నూలు, ప్రజానావ:** కర్నూలులోని ప్రభుత్వాసుపత్రిలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. గ్యాస్ట్రో ఎంట్రాలజి వార్డు సమీపంలో కోసిన నిమ్మకాయలు, రంగు దారాలు, ఆకులు, వక్క చీటీలు కనిపించడంతో ఆస్పత్రిలోని సిబ్బందితో పాటు రోగులు, వారి బంధువులు భయాందోళనకు గురయ్యారు. గుర్తు తెలియని వ్యక్తులు వాటిని మూడు వరుసల్లో పెట్టారు. ఆసుపత్రిలో ఉన్న రోగికి నయం కావాలని ఈ పూజలు చేశారా, ఎవరికైనా చెడు జరగాలని చేసారా అనే అనుమా నాలు అక్కడి వారిలో వ్యక్తం అవుతున్నాయి. రాత్రి వేళ చీకట్లో గుర్తు తెలియని వ్యక్తులు పూజలు చేసినట్లు తెలిసింది. మధ్యాహ్నం వరకూ కూడా తొలగించకపోవ డంతో భయపడుతూ వైద్య సిబ్బంది, రోగుల సహాయకులు అటు, ఇటు తిరిగారు.



# కవలలకు జన్మనిచ్చిన తెలుగు బుల్లితెర నటి

'ఆహా' మూవీతో చైల్డ్ ఆర్టిస్టా ఇండస్ట్రీకి పరిచయం అయిన కరుణ భూషణ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆ తర్వాత శంకర్ దాదా ఎంబిబిఎస్, కొంచెం ఇష్టం కొంచెం కష్టం, నిన్నే ఇష్టపడ్డాను, కాటమరాయుడు వంటి సినిమాల్లో నటించింది. ఆ తర్వాత సీరియల్స్ వైపు మళ్ళింది. అక్కడ మొగలి రేకులు, వైదేహి పరిణయం, అభిషేకం వంటి సీరియల్స్లో నటించి మెప్పించింది. ముఖ్యంగా అభిషేకం సీరియల్లో తన నటనకు, తన అందానికి మంచి గుర్తింపు లభించింది. ప్రస్తుతం వైదేహి పరిణయం సీరియల్ లో నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రను చేస్తోంది కరుణ భూషణ్. ఇదిలా ఉండగా తాజాగా ఈమె పెట్టిన పోస్ట్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఆ పోస్టో భాగంగా.. కరుణ భూషణ్ రెండో సారి తల్లిగా ప్రమోషన్ పొందింది. అయితే ఈసారి ఆమె ఆనందం డబుల్ అయ్యింది. ఆమె కవల పిల్లలకు జన్మనిచ్చింది.

# అక్కివారిపాలెంలో అతిసార

## 20 మందికి అస్వస్థత

**బాపట్ల, ప్రజానావ:** బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం పెదపూలివరు పంచాయతీ అక్కివారిపాలెం గ్రామంలో అతిసారతో 20 మంది అస్వస్థతకు గురయ్యారు. తాగునీరు కలుషితం కావడంతో వాంతులు, విరోచనాలతో బాధపడుతున్నారు. సమాచారం తెలుసుకున్న వెల్లటూరు పిహెచ్‌సి వైద్యులు ఇంటింటి సర్వే చేపట్టారు. గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. తీవ్రంగా బాధపడుతున్న ఆరుగురు మహిళలను తెనాలి వైద్యశాలకు తరలించారు. డిఎంఅండ్‌హెచ్ఓ విజయమ్మ, జిల్లా ఎపిడమిక్ విభాగం సిబ్బంది శనివారం గ్రామాన్ని సందర్శించి, వివరాలు సేకరించారు. బాధితులు కోలుకునే వరకు వైద్య శిబిరాలు కొనసాగిస్తామని తెలిపారు. అతిసారకు గల కారణాలు తెలుసుకుని, చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు.

# మృత్యువు అంచున 50వేల మంది పిల్లలు

**గాజా :** ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈద్ అల్-ఫితర్ జరుపుకోవడానికి సిద్ధమవుతున్న తరుణంలో గాజాలో 50,000 మంది పిల్లలు తగినంత ఆహారం, పోషకాహారం లేకపోవడంతో మరణాల అంచున ఉన్నారు. ఇజ్రాయెల్ దిగ్బంధనం కారణంగా ఆహారం, ఔషధాల కొరతే సంక్షోభానికి కారణమవుతుందని ఐక్యరాజ్యసమితి శరణార్థి సంస్థ తెలిపింది. పౌష్టికాహారం అత్యవసరంగా పంపిణీ చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని శరణార్థి సంస్థ ఎక్స్ లో పోస్టు చేసింది. గాజాలోని పిల్లలకు సరైన సహాయం అందడం లేదని యునిసెఫ్ కూడా స్పందించింది. సహాయాన్ని అందించడానికి యుఎన్ ప్రయత్నాలు సైనిక తనిఖీ కేంద్రాల వద్ద నిరోధించబడ్డాయి. ఐక్యరాజ్యసమితి ఏర్పాటైనప్పటి నుంచి ప్రస్తుత యుద్ధంలో అత్యధిక మంది స్వచ్ఛంద సేవకులు మరణించారని యునిసెఫ్ ప్రతినిధి జేమ్స్ ఎల్డర్ అన్నారు. గడిచిన 24 గంటల్లో ఇజ్రాయెల్ దళాలు వివిధ ఇళ్లపై జరిపిన బాంబు దాడిలో 30 మంది మరణించారు.



# 21 సెకన్లలో మూత్ర విసర్జన ఆరోగ్యకరం

**న్యూఢిల్లీ :** మూత్ర విసర్జనకు పట్టే సమయాన్ని బట్టి ఆరోగ్య స్థితిని గుర్తించవచ్చని పరిశోధకులు గుర్తించా రు. మూత్రాశయాన్ని పర్యవేక్షిస్తూ, ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఓ చిన్న చిట్కా ఉందని వారు తెలిపారు. జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు నిర్వహించిన అధ్యయనం ఈ చిట్కాకు ప్రేరణనిచ్చింది. మూత్ర విసర్జనకు పట్టే సమయాన్ని బట్టి ఆరోగ్య స్థితిని గుర్తించవచ్చని పరిశోధకులు గుర్తించారు. మూత్రాశయాన్ని పర్యవేక్షిస్తూ, ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఓ చిన్న చిట్కా ఉందని వారు తెలిపారు. జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు నిర్వహించిన అధ్యయనం ఈ చిట్కాకు ప్రేరణనిచ్చింది. మనుషులు సుమారు 21 సెకండ్లలో మూత్ర విసర్జనను పూర్తి చేయడం ఆరోగ్యకరమని ఈ అధ్యయనం వెల్లడించింది. పదేపదే మూత్రవిసర్జన చేసినా, తక్కువసార్లు చేసినా ఆరోగ్యానికి నష్టమేనని తేలింది.

www.prajanaava.in || హైదరాబాద్ సోమవారం, జూన్ 17, 2024 || ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..




# అమ్మాయిలు అదుర్స్


## తొలి వన్డేలో దక్షిణాఫ్రికాపై భారత్ విజయం

**బెంగళూరు:** సౌతాఫ్రికాతో సొంతగడ్డపై జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో భారత మహిళల జట్టు శుభారంభం చేసింది. బెంగళూరు వేదికగా ఆదివారం జరిగిన తొలి వన్డేలో సమష్టిగా రాణించిన టీమిండియా 143 పరుగుల భారీ తేడాతో సౌతాఫ్రికాను చిత్తు చేసింది. బ్యాటింగ్‌లో స్మృతి మంధాన (127 బంతుల్లో 12 ఫోర్లు, సిక్స్‌తో 117) శతక్కొట్టగా.. బౌలింగ్‌లో స్పిన్నర్లు ఆశా శోభనా(4/21), దీప్తి శర్మ(2/10) నిప్పులు చెరిగారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 265 పరుగులు చేసింది. స్మృతి మంధాన శతకానికి తోడుగా దీప్తి శర్మ(48 బంతుల్లో 3 ఫోర్లతో 37 నాటౌట్), పూజా వస్త్రాకర్(42 బంతుల్లో 3 ఫోర్లతో 31 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. 99 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ జట్టును మంధాన తన సూపర్ బ్యాటింగ్‌తో ఆదుకుంది. దీప్తి శర్మతో 6వ వికెట్‌కు 81 పరుగులు.. పూజా వస్త్రాకర్‌తో ఏడో వికెట్‌కు 58 పరుగులు జోడించి భారీ స్కోర్ అందించింది. సౌతాఫ్రికా బౌలర్లలో అయాబోంగా ఖాక(3/47) మూడు వికెట్లు తీయగా.. మసబట క్లాస్ (2/51) రెండు వికెట్లు పడగొట్టాడు. అన్నేరీ డెర్క్‌సెన్, నోంకులెకో మ్లబా, షాంగేస్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన సౌతాఫ్రికా 37.4 ఓవర్లలో 122 పరుగులకు ఆలౌటైంది. సునే లూస్(33), మరిజన్నే కాప్ (24), సినాలో జఫ్టా(27 నాటౌట్) రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. కెప్టెన్ లారా వోల్వార్డ్(4), తజిమ్ బ్రిట్స్(18), అన్నెక్ బోచ్(5), అన్నేరి డెర్క్‌సన్(1), షాంగేస్(8) తీవ్రంగా నిరాశపరిచారు. భారత బౌలర్లలో ఆశా శోభనా, దీప్తి శర్మలతో పాటు రేణుకా సింగ్, పూజా వస్త్రాకర్, రాధా యాదవ్ తలో వికెట్ తీసారు.

### చరిత్ర సృష్టించిన మంధాన

భారత మహిళా జట్టు ఓపెనర్ స్మృతి మంధాన చరిత్ర సృష్టించింది. వన్డేల్లో ఆరో సెంచరీతో 7 వేల పరుగుల క్లబ్‌లో చేరింది. దాంతో, ఈ ఫీట్ సాధించిన రెండో మహిళా క్రికెటర్‌గా మంధాన రికార్డు నెలకొల్పింది. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న వన్డేలో 56 పరుగుల వద్ద భారత వైస్ కెప్టెన్ అంతర్జాతీయ క్రికెట్‌లో 7వేల పరుగుల మైలురాయికి చేరింది. తద్వారా మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ తర్వాత ఈ ఘనత సొంతం చేసుకున్న ప్లేయర్‌గా మంధాన చరిత్ర పుటల్లో నిలిచింది. మిథాలీ 10,868 పరుగులతో టాప్‌లో కొనసాగుతోంది.





# గంభీరే టీమిండియా కోచ్!

**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ త్వరలోనే కొత్త పాత్రలో కనిపించబోతున్నాడు! భారత పురుషుల క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా అతని ఎంపిక ఖాయమైందని తెలిసింది. బీసీసీఐ అధికారికంగా ప్రకటించడమే మిగిలింది. ప్రస్తుతం జరుగు తున్న టీ20 ప్రపంచకప్‌తో ప్రధాన కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం పూర్తవుతుంది. ఆ వెంటనే అతని స్థానంలో గంభీర్ తన పని మొదలెట్టనున్నాడు. ఈ మేరకు గంభీర్ డిమాండ్‌కు బీసీసీఐ పచ్చ జెండా ఊపినట్లు తెలిసింది. జట్టు సహాయక కోచింగ్ సిబ్బందిని తానే నిర్ణయిస్తానని, అందుకు సమ్మతి స్తేనే కోచ్‌గా వస్తానని గంభీర్ డిమాండ్ చేశారని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అందుకు బోర్డు కూడా అంగీకరించిందని సమాచారం. "భారత జట్టు ప్రధాన కోచ్ పదవి కోసం గంభీర్‌తో చర్చించాం. టీ20 ప్రపంచకప్ ముగిసిన తర్వాత ద్రవిడ్ స్థానాన్ని అతను భర్తీ చేస్తాడు" అని బీసీసీఐ వర్గాలు చెప్పాయి. ప్రస్తుతం బ్యాటింగ్‌కు విక్రమ్ రాథోడ్, బౌలింగ్‌కు పారస్ మాం బ్రే, ఫీల్డింగ్‌కు దిలీప్ సహాయ కోచ్‌లుగా ఉన్నారు. వీళ్ల స్థానాల్లో కొత్తవాళ్లను గంభీర్ తీసుకునే అవకాశముంది. భారత జట్టు కోచ్‌గా గంభీర్‌ను ఎంపిక చేస్తారని కొంత కాలంగా ఊహాగానాలు సాగుతోన్న సం గతి తెలిసిందే. ఈ ఏడాది ఐపీఎల్‌లో మెంటార్‌గా కోల్‌కతా నైట్‌రైడర్స్ టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన 42 ఏళ్ల గంభీర్ కూడా టీమ్‌ఇండియా కోచ్ పదవిపై ఆసక్తి కనబరిచాడు. జాతీయ జట్టుకు కోచ్‌గా పని చేయడం కంటే పెద్ద గౌరవం ఇంకేముంటుందని ఇటీవల పేర్కొన్నాడు. 2007 టీ20, 2011 వన్డే ప్రపంచకప్‌లను టీమ్‌ఇండియా సొంతం చేసుకోవడంలో గంభీర్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే.




# ఆర్ట్ వర్క్‌తో కోహ్లీకి కూతురు ఫాదర్స్ డే శుభాకాంక్షలు

**న్యూయార్క్:** భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ గారాల కూతురు వామిక 'ఫాదర్స్ డే' శుభాకాంక్షలు తెలిపింది. ఆర్ట్ వర్క్ ద్వారా వామిక తండ్రి విరాట్‌పై తన ప్రేమను తెలియజేసింది. ఆ బొమ్మను అనుష్కా శర్మ ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టింది. ఆ పోస్ట్‌కు 'ఒకే వ్యక్తి పలు విషయాల్లో ఉత్తమంగా ఎలా ఉండగలడు. ఇది ఆశ్చర్యకరం. వీ లవ్ యూ విరాట్ కోహ్లీ' అని ఆమె క్యాప్షన్ రాసింది. వామికా గీసిన ఆ బొమ్మలో రెండు పాద ముద్రలు ఉన్నాయి. ఒకటి ఆమెది కాగా.. మరొకటి కోహ్లీది. అంతేకాదు దానిపై 'హ్యాపీ ఫాదర్స్ డే' అని రాసి ఉంది. ఈ స్పెషల్ పోస్ట్ చూసిన కోహ్లీ వామికా ఆర్ట్ వర్క్‌కు ఫిదా అవుతున్నారు.



# భజన్ కౌర్‌కు స్వర్ణం

## పారిస్ బెర్తు దక్కించుకున్న యువ ఆర్చర్

**అంటల్య:** 'ఫైనల్ ఒలింపిక్ క్వాలిఫయర్స్'లో భారత యువ ఆర్చర్ భజన్ కౌర్ స్వర్ణ పతకం గెలిచి సత్తా చాటింది. టర్కీ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో 18 ఏండ్ల కౌర్.. మహిళల వ్యక్తిగత రికర్వ్ ఈవెంట్ ఫైనల్‌లో 6-2 (28-26, 29-29, 29-26, 29-29)తో మొబినా ఫల్లా (ఇరాన్)ను మట్టికరిపించి పసిడి గెలుచుకుంది. పూర్తి ఏకపక్షంగా సాగిన ఫైనల్‌లో నెగ్గిన కౌర్.. పారిస్ ఒలింపిక్స్‌లో బెర్తునూ సాధించింది. ఈ ఈవెంట్‌లో మూడో సీడ్‌గా బరిలోకి దిగిన కౌర్.. బిషిండె (మంగోలియా), ఉర్స (స్లోవేనియా)ను ఓడించి సెమీఫైనల్ చేరింది. సెమీస్‌లో అలెగ్జాండ్రాను చిత్తచేసి ఫైనల్‌కు అర్హత సాధించింది. ఇదే పోటీలలో మరో భారత ఆర్చర్ అంకిత.. క్వార్టర్స్ చేరడంతో ఆమె కూడా పారిస్ కోటా దక్కించుకుంది. భారత స్టార్ ఆర్చర్ దీపికా కుమారి తొలి రౌండ్‌లోనే వెనుదిరిగి నిరాశపరిచింది.



# ఇంగ్లండ్‌ను బతికించిన స్కాట్లాండ్

## ఉత్కంఠ పోరులో ఆసీస్ చేతిలో ఓటమి

## నమీబియాపై గెలుపుతో సూపర్-8కు బట్లర్ సేన

**సెయింట్ లూసియా:** పొట్టి ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగినా వరుణుడి వరుస షాకులతో పాటు గ్రూపు దశలో ఆస్ట్రేలియా చేతిలో ఓడటంతో తదుపరి దశకు ముందంజ వేస్తుందా? లేదా? అన్న అనుమానాల నడుమ ఇంగ్లండ్ ఎట్టకేలకు సూపర్-8కు చేరింది. ఆస్ట్రేలియాతో ఆఖరి గ్రూప్ మ్యాచ్‌లో స్కాట్లాండ్ పోరాడి ఓడటంతో బట్లర్ సేనకు రూట్ క్లియర్ అయింది. అంతకుముందు ఇంగ్లండ్.. వర్షం కారణంగా పది ఓవర్లే సాధ్యమయిన మ్యాచ్‌లో నమీబియాను ఓడించడంతో ఆ జట్టు ఊపిరి పీల్చుకుంది.



# ఇటలీ, నెదర్లాండ్స్ బోణీ

**హాంబర్గ్:** యూరో కప్-2024లో డిఫెండింగ్ చాంపియన్ ఇటలీ బోణీ కొట్టింది. హాంబర్గ్ (జర్మనీ) వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 2-1తో అల్బేనియను ఓడించింది. ఇరు జట్ల మధ్య హోరాహోరీగా సాగిన పోరులో అల్బేనియా తరఫున ఆట తొలి నిమిషంలోనే నెడిమ్ బజ్రామి గోల్ చేసినా ఆ తర్వాత ఇటలీ పుంజుకుంది. అలెస్సండ్రో బస్తోని (11వ నిమిషంలో), నికొలో బరెల్ల (16వ) గోల్స్ సాధించారు. మరో పోరులో నెదర్లాండ్స్.. 2-1తో పోలండ్‌పై గెలిచింది. ఆడమ్ బుకస 16వ నిమిషంలో పోలండ్‌కు ఏకైక గోల్ చేయగా డచ్ జట్టుకు గక్పొ తొలి గోల్ అందించాడు. ఆట మరికొద్దిసేపట్లో ముగుస్తుందనగా 83వ నిమిషంలో వెఘార్స్ గోల్ చేసి నెదర్లాండ్స్‌కు విజయాన్ని అందించాడు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. TELTEL02116